648) హిందోళవసంతం

ప॥ ఎన్నికైశ్రీవేంకటేశు డితడు గలుగగానె । అన్నిటా నందరిబోనిఅజ్ఞానాలు బాసెను ॥

చ॥ సకలశాస్త్రములందు సందేహమేకాని । వొకరు దైవమహిమ కొడబడరు ।
అకటా బాసచేసినయందుకైనా నమ్మరు । వికలచిత్తులెల్లాను విష్ణుదాస్యమునకు ॥

చ॥ గక్కన గర్మము చేసి కడునలయుటేకాని । వొక్కమాటు హరి బాడ నొడబడరు ।
తక్కక పెద్దలుగాగ తలవణకుటేకాని । వుక్కటి కాండ్లు హరి బూజించనేరరు ॥

చ॥ చిత్తములో వివేకించి చింత బొరలుటేకాని । వొత్తి హరిపై భార మొప్పగించరు ।
హత్తినశ్రీవేంకటేశు డటె దయదలచగా । మత్తిలి ప్రసన్నులెల్లా మరేమిటా దప్పరు ॥